భద్రాద్రి కొత్తగూడెం
సోమవారం 6 నవంబర్ 2023




కొత్తగూడెం సభలో సీఎం కేసీఆర్‌కు అభివాదం చేస్తున్న ఇల్లెందు అభ్యర్థి హరిప్రియ


సభా ప్రాంగణంలో సీఎం కేసీఆర్‌కు స్వాగతం పలుకుతున్న గిరిజనులు


కోయ నృత్యంలో ఆదివాసీ యువతులు


కోలాటాలతో మహిళల స్వాగతం


సభకు వచ్చిన మహిళలతో యువతి సెల్ఫీ


సీఎం కేసీఆర్ ప్రసంగాన్ని వింటూ.. సెల్‌లో బంధిస్తున్న యువకులు


సభలో మధుప్రియ పాటకు స్టెప్పులేస్తున్న కళాకారులు, మహిళా నాయకులు



సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభలో ప్రసంగిస్తున్న కొత్తగూడెం బీఆర్ఎస్ అభ్యర్థి వనమా. వేదికపై ఎంపీలు నామా, వద్దిరాజు, పార్థసారథిరెడ్డి, విప్ రేగా, మున్సిపల్ చైర్‌పర్సన్ సీతాలక్ష్మి

# కొత్తగూడెం జన సంద్రం

## కొత్తగూడెం సభ సైడ్‌లైట్స్

సీఎం కేసీఆర్ కొత్తగూడెం ప్రగతి మైదానం హెలిప్యాడ్ వద్దకు మధ్యాహ్నం 3:01 గంటలకు చేరుకున్నారు. ఎంపీ వద్ది రాజు రవిచంద్ర, కోనేరు చిన్ని, కోనేరు పూర్ణచంద్రరావు, తెల్లం వెంకట్రావు పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికారు.

- 3:12 గంటలకు కొత్తగూడెం ప్రకాశం స్టేడియానికి చేరుకున్నారు.
- ఉద్యమకారుడు హుస్సేన్.. కేసీఆర్‌కు దట్టి కట్టాడు. హుస్సేన్ బర్త్‌డే కావడంతో సీఎం ఆశీర్వచనం తీసుకొన్నాడు. అయితే, గతంలోనూ కేసీఆర్ వచ్చినప్పుడు హుస్సేన్ దట్టి కట్టాడు.
- ముందుగా ఎమ్మెల్యే వనమా సభాధ్యక్షత వహించి మాట్లాడారు.
- సభా ప్రాంగణమంతా గులాబీ రంగుతో నిండిపోయాయి. తల్లిదండ్రులు తమ చిన్నారులను తీసుకొని సీఎం కేసీఆర్‌ను చూపించారు. దీంతో చిన్నారులు సంతోషం వ్యక్తం చేశారు.
- ధూంధాం ఆటాపాటలకు యువతీ యువకులు కేరింతలు కొట్టారు.
- గాయని మధుప్రియ పాటలు అలరించాయి.
- అనుకున్నదానికంటే జనం ఎక్కువ సంఖ్యలో హాజరయ్యారు.
- సీఎం కేసీఆర్ దాదాపు 21 నిమిషాలపాటు ప్రసంగించి 3:33కి ముగించారు.
- సాయంత్రం 4:15కు హెలీప్యాడ్ నుంచి ఖమ్మం సభకు బయలుదేరారు.
- సభ వద్దకు సీఎం రాగానే 'జై కేసీఆర్' అంటూ ప్రజలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.
- కొమ్ము నృత్యాలు, డప్పు డ్యాన్స్‌లు ఆకర్షణగా నిలిచాయి.
- ఇల్లెందు ఎమ్మెల్యే హరిప్రియ, మహిళా ప్రజాప్రతినిధులు వేదికపై నృత్యాలు చేశారు.
- 'మాజీ మంత్రి కోనేరు నాగేశ్వరరావు నా మిత్రుడు' అంటూ సీఎం కేసీఆర్ అన్నారు.


ప్రగతి నివేదికను చదువుతున్న సీఎం కేసీఆర్

### జాతరను తలపించిన సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ
### సభకు కదంతొక్కిన నియోజకవర్గ ప్రజానీకం
### సభ సక్సెస్‌తో బీఆర్ఎస్ శ్రేణుల్లో జోష్

ఉవ్వెత్తున కదలివచ్చిన జన ప్రవాహంతో సభా ప్రాంగణం జాతరను తలపించింది. చేతిలో గులాబీ జెండా, మెడలో కండువాతో సభకు హాజరైన యువత 'కొత్త' ఊపును తీసుకొచ్చింది. వాహనాలన్నీ సభా ప్రాంగణం వైపు పరుగులు పెట్టడంతో రెట్టించిన ఉత్సాహం నింపింది. కొత్తగూడెంలోని ప్రకాశం స్టేడియంలో ఆదివారం నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభకు 'జై బీఆర్ఎస్.. జై జై కేసీఆర్.. జయహో తెలంగాణ..' అంటూ నియోజకవర్గ ప్రజానీకం కదం తొక్కారు. సభలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రసంగం కొనసాగినంతసేపు బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజలు ఆసక్తిగా విన్నారు. సంబురంతో నినాదాలు చేసి జోష్ నింపించారు. మంచి వ్యక్తిత్వం ఉన్న బీఆర్ఎస్ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావును భారీ మెజార్టీతో గెలిపించి ఆశీర్వదించాలని సీఎం కేసీఆర్ పిలుపునిచ్చారు.

*- నమస్తే నెట్‌వర్క్*








గులాబీ బాస్ మాస్క్‌తో ఓ అభిమాని


సీఎం కేసీఆర్ ప్రసంగిస్తుండగా ఆనందంతో యువకుల కేరింతలు


సీఎం సభకు హాజరైన మహిళలు


సీఎం కేసీఆర్ ప్రసంగాన్ని శ్రద్ధగా వింటున్న ప్రజలు


సభలో మాట్లాడుతున్న ఎంపీ వద్దిరాజు




జై కేసీఆర్.. జైజై కేసీఆర్ అంటూ నినాదాలు


సభలో గులాబీ పాగాతో ముస్లిం చిన్నారి


ప్రజా ఆశీర్వాద సభకు హాజరైన జనం